2 లో..



గ్రామ ప్రగతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శనివారం 13 డిసెంబర్ 2025 పేజీలు : 14


## స్టేజ్- టు ఆర్ ఓ సస్పెండ్

నల్గొండ డిసెంబర్ 12(ప్రజా జ్యోతి ప్రతినిధి)

: నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మండలం, చిన్న కాపర్తి గ్రామంలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో పోలైన బ్యాలెట్ పత్రాలు బయటికి వచ్చిన సంఘటన లో స్టేజ్- టు ఆర్ ఓ ను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.



పోలైన బ్యాలెట్ పేపర్లను బయటకు తీసుకువచ్చిన పేరు తెలియని వ్యక్తి పై 233 సెక్షన్ కింద ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ మొత్తం సంఘటనపై విచారణ నిర్వహించేందుకుగాను నల్గొండ ఆర్ డి వో ను విచారణ అధికారిగా నియమించినట్లు తెలిపారు. మిగిలిపోయిన బ్యాలెట్ పత్రాలన్నింటిని ఆర్ డి ఓ సమక్షంలో భద్రపరచాలని, దీనిని వీడియోగ్రఫీ చేయించాలని ఆదేశించారు.

## ప్రచారానికి తెర.. మొదలైన

# ప్రలోభాల ఎర..!

స్థానిక సంస్థల ఎన్నికల్లో రెండవ దశ పోలింగ్ జరగనున్న మిర్యాలగూడ నియోజకవర్గంలో శుక్రవారంతో ప్రచారానికి తెర పడగా.. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు ప్రలోభాలకు తెర లేపారు. సర్పంచులుగా,వార్డు సభ్యులుగా వివిధ రాజకీయ పక్షాల మద్దతు బరిలో నిలిచిన అభ్యర్థులు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముమ్మర ప్రచారం నిర్వహించారు.

5



## యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ఆండాళ్ అమ్మ ఉంజలి సేవోత్సవం

యాదగిరిగుట్ట డిసెంబర్ 12(ప్రజా జ్యోతి):శ్రీ



స్వామి వారి ఆలయంలో ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు జరిపించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.అమ్మవారిని ప్రధాన ఆలయం నందు అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు.

## అంతర్జాతీయ పురస్కారం అందుకున్న

# యోగా మాస్టర్ డాక్టర్ పరంగి రవి

### యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

### - కేంద్ర మంత్రి శ్రీహర్ష్ మల్హోత్రా

మిర్యాలగూడ, డిసెంబర్ 12,( ప్రజాజ్యోతి ): అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన యూనివర్సల్ యోగా మాస్టర్ డాక్టర్ పరంగి రవి కి అంతర్జాతీయ గ్లోబల్ పీస్ హ్యూమానిటీ అవార్డు అందుకున్నారు.శుక్రవారం న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో బెల్జియం, యూరోప్,భారత్ ల సహకారంతో నిర్వహిస్తున్న ఆలంబన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రవికి కేంద్ర జాతీయ రహదారుల శాఖ మంత్రి శ్రీ హర్ష మల్హోత్ర చేతుల మీదుగా గ్లోబల్ పీస్ హ్యూమానిటీ అవార్డ్ ను వారు ప్రదానం చేశారు. అనంతరం వరల్డ్





హ్యూమన్ రైట్స్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ గా రవిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. యోగ గురువుగాని కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న డాక్టర్ రవి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ హ్యూమన్ రైట్స్ నిర్వాహకులు యోగ్రాజ్ శర్మ , విజయ్ మాలిక్, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ చంద్ర కాంత్ సంభాజీ పాండవ్, పాల్గొన్నారు.

## జనవరి 31న చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు

యాదగిరిగుట్ట డిసెంబర్ 12(ప్రజా జ్యోతి):శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో వైదిక ప్రచారం ధార్మిక ప్రచారంలో భాగంగా వచ్చే సంవత్సరం జనవరి 31న వ్యాస పూర్ణిమ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు ప్రవచనల కార్యక్రమం ఉంటుందని ఆలయ అధికారులు తెలియజేశారు. ఈ మేరకు టెంపుల్ ఈవో కోటేశ్వరంరావు ను శుక్రవారం కలిసి ప్రవచన కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించారు. కావున భక్తులంతా ఈ కార్యక్రమాన్ని తిలకించి స్వామివారి ఆశీస్సులు పొందాలన్నారు.



## బిక్షాటన చేస్తున్నా వృద్ధులకు

# దుప్పట్లు పంపిణీ

కోదాడ టౌన్, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):

సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. ముస్లింలకు పవిత్రమైన రోజు అయిన శుక్రవారం నాడు చలిలో వణుకుతూ మసీదుల వద్ద బిక్షాటన చేస్తున్న వృద్ధులకు, అనాధలకు దుప్పట్లను ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలేమియా, యస్ దాని, హసన్ జానీ, తిరుపతమ్మ, వీరబాబు, రాంబాబు, హుస్సేన్, పాల్గొన్నారు.



# గ్రామ ప్రగతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

## ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

## చివరి రోజు విస్తృతంగా ఎన్నికల ప్రచారం



**హాలియా,డిసెంబర్12(ప్రజా జ్యోతి)**

ఆదివారం జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు.గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికలకు చివరి రోజు కావడంతో ముమ్మరంగా మండలంలో అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలో పాలెం చింతగూడెం రామడుగు పులిమామిడి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం నిర్వహించారు.ప్రతి ఊళ్లో మహిళలు మంగళ హారతులతో బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గ్రామాలలో గెలిస్తేనే గ్రామ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు సాధ్యమవుతుందని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తుందని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని తెలిపారు. వచ్చే మూడేళ్లలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తుందని తెలిపారు.గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అధికార పార్టీకి చెందిన సర్పంచులే ప్రజాప్రతినిధులుగా ఎన్నికైతే గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతాయని అన్నారు. 14న జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్,సర్పంచ్ అభ్యర్థులు సోమరాజు,మందడి సుధాకర్ రెడ్డి,మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి,నిమ్మల లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శర్బనాపురం ఉపసర్పంచిగా మౌనిక

**ఆలేరు డిసెంబర్ 12 ప్రజా జ్యోతి**



ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో గురువారం సర్పంచ్ ఎన్నికలు నిర్వహించగా గ్రామ ఉపసర్పంచిగా సైదాపురం మౌనిక ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మౌనిక మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి చేసేందుకు అందరితో కలిసికట్టుగా పనిచేస్తానన్నారు. గ్రామంలో సమస్యలు లేకుండా చూసుకుంటానన్నారు

# కొనసాగుతున్న కర్నాటకం

## విందు రాజకీయం

## ఎమ్మెల్యేలతో డికె డిన్నర్ మీటింగ

**బెంగళూరు,**

కర్ణాటక రాజకీయాలు కొన్ని నెలలుగా చర్చనీయాంశమవుతున్నాయి. సిఎం పదవి కోరుకుంటున్న డికె శివకుమార్ ఎత్తులు వేస్తున్నారు. అంతకు మించి అన్నట్లు సిద్దరామయ్య కూడా పావులు కదుపుతున్నారు. దీంతో ఇప్పుడు ఈ ఇద్దరి రాజకీయం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దిల్లీ పర్యటనలు, బ్రేక్‌ఫాస్ట్ మీట్‌లు వార్తల్లో నిలుస్తున్నాయి. ఇప్పుడు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ విందు రాజకీయం చేశారు. గురువారం రాత్రి 30 మందికి పైగా ఎమ్మెల్యేలతో కలిసి శివకుమార్ డిన్నర్ చేశారు. వారిలో కొందరు మంత్రులు కూడా ఉన్నారని, కాంగ్రెస్ నేత ప్రవీణ్ ఫామ్‌హౌస్‌లో ఈ మీటింగ్ జరిగిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భాజపా నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యేలు ఎస్‌టీ సోమశేఖర్, శివరామ్ హెబ్బర్ కూడా ఈ డిన్నర్‌కు వచ్చినట్లు పేర్కొన్నాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కొందరు మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఒకరోజు ముందు ఇలాంటి డిన్నర్‌లోనే పాల్గొనడం గమనార్హం. వారికి బెళగావి నార్త్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఆతిథ్యం ఇచ్చారు. ఇవన్నీ సాధారణ కార్యక్రమాలేనని నేతలు చెబుతున్నారు. ఎమ్మెల్యే ఇంట్లో జరిగిన విందులో పాల్గొన్నాం. అందులో ప్రత్యేకత ఏమీ లేదు. అదొక స్నేహపూర్వక సమావేశం'అని డీకే అన్నారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై కొన్ని రోజులుగా ఊహాగానాలు వినిపిస్తోన్న తరుణంలో ఈ బల ప్రదర్శనలు జరుగుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# వాల్మీకులను ఎస్టీల్లో చేర్చాలి

## పార్లమెంట్‌లో డిమాండ్ వినిపించిన ఎంపిలకు కృతజ్ఞతలు

**కర్నూలు,**

వాల్మీకి సమాజానికి ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని పార్లమెంటులో గట్టిగా స్వరం వినిపించిన కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరిలకు జాతీయ వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి నేత బలరాం కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా వాల్మీకులు అనుభవిస్తున్న అన్యాయం, రిజర్వేషన్ కోసం జరుగుతున్న నిరంతర పోరాటాన్ని గుర్తించిన ఎంపీలు దేశ అత్యున్నత వేదిక అయిన పార్లమెంటులో అంశాన్ని లేవనెత్తడం చారిత్రాత్మక పరిణామమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ అమలులో ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అప్పటి పాలకుల నిర్ణయాలతో సమాజాన్ని ప్రాంతాలవారీగా విభజించి రిజర్వేషన్ హక్కులను హరించారని బలరాం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయాన్ని సరిచేయాల్సిన బాధ్యత నేటి పాలకులపై ఉందని, వాల్మీకుల ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంపీల పోరాటాన్ని వాల్మీకి సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుం టుందని, ఇదే తీరులో అసెంబ్లీలోనూ ఎమ్మెల్యేలు పార్టీలకు అతీతంగా గళమెత్తాలని బలరాం విజ్ఞప్తి చేశారు. పార్లమెంటులో ఎంపీలు వినిపించిన గళానికి బలాన్నిచ్చేందుకు జిల్లా, మండల స్థాయిలో వాల్మీకి సమాజాన్ని సంఘటితం చేస్తూ ఉద్యమాలను మరింత వేగవంతం చేస్తామని ప్రకటించారు. ఎస్టీ రిజర్వేషన్ అమలులోకి వస్తే వేలాది వాల్మీకి విద్యార్థులు, నిరుద్యోగ యువతకు విద్య ఉద్యోగాల్లో బంగారు అవకాశాలు లభిస్తాయని, వారి భవిష్యత్తు వెలిగిపోతుందని బలరాం నమ్మకం వ్యక్తం చేశారు. వాల్మీకుల హక్కుల సాధన కోసం అందరూ ఒకే వేదికపైకి వచ్చి ఆందోళనలను మరింత జోరుగా కొనసాగించాలని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ హామీలే తప్ప అమలు లేదు

## పాతబస్తీ జనంబాటలో కవిత విమర్శలు

**హైదరాబాద్,**

హైదరాబాద్ నగరంలోని మలక్‌పేట, యాకుత్‌పురా, చాంద్రాయణ గుట్ట నియోజకవర్గాల్లో గురువారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమెల్సీ కల్వకుంట్ల కవిత జాగృతి జనంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. సైదాబాద్‌లో స్టీల్‌బ్రిడ్జి పనులను పరిశీలించి ఐదేళ్లుగా నిర్మాణం జరుగుతున్నా ఇంకా పూర్తి కాకపోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇవ్వడమే తప్ప నెరవేర్చిందేమీ లేదని విమర్శించారు. పాతబస్తీలో పర్యటిస్తే గోతులమయంగా మారిన రోడ్లు, 30ఏళ్ల క్రితం వేసిన మ్యాన్‌హోళ్లు తప్ప నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ పైపులైన్లు కనిపించడం లేదన్నారు. పురాణ షహర్ కాదు.. హమారా షహర్ అని, అందరితో సమానంగా అభివృద్ధి జరగాలని కోరారు. గౌలిపురా ముంపు ప్రాంతాల సమస్యను పరిష్కరించాలన్నారు. పాతబస్తీ అభివృద్ధికి ప్రభుత్వం తక్కువ బ్జడెట్ ఇచ్చి చిన్నచూపు చూస్తున్నదని ఆరోపించారు. ముసారాంబాగ్ చౌరస్తాలో ఎ?ససీ, ఎస్‌టీ, బీసీ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో దానిపై ఆధారపడిన చాలా మంది విద్యార్థులు చదువులకు దూరమయ్యే ప్రమాదముందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. హామీ ప్రకారం విద్యార్థులకు స్కూటీలు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి వ్యాపారులు, హమాలీలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 42 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ మార్కెట్‌లో కనీస సౌకర్యాలు, పారిశుధ్యంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. యాకుత్‌పుర నియోజకవర్గం సింగరేణి కాలనీ, ఖాజాబాగ్, చింతల బస్తీల్లో కవిత ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుడిసెవాసులతో సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు వచ్చినా బస్తీల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు దుర్భర జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జాగృతి నాయకులు శైలజా గౌడ్, రాధాకృష్ణ, ఆశిశ్ దూబె, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై బాబు ఏరియల్ సర్వే

**విశాఖపట్టణం,**

ఉత్తరాంధ్రలో నిర్మితమవుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతిని సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం హెలికాప్టర్ ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఐటీ కంపెనీలకు సంబంధించి వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణాల్ని ఆయన పరిశీలించారు. అలాగే విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌లో జరుగుతున్న పలు కీలక ప్రాజెక్టుల పురోగతిపై ఉన్నతాధికారులతో మాట్లాడి ఆరా తీశారు. ఇక భోగాపురం ఎయిర్ పోర్టు, రాయ్‌పూర్ – విశాఖ జాతీయ రహదారి, తీర ప్రాంతంలోని రహదారులు, కనెక్టివిటీ ప్రాజెక్టులపై అధికారులతో సీఎం చంద్రబాబు చర్చించారు.పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఐటీ కంపెనీలకు సంబంధించి వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణాలను హెలికాప్టర్ ద్వారా పరిశీలించారు. విశాఖ ఎకనామిక్ రీజియన్‌లో కీలకమైన ప్రాజెక్టుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# యక్షగాన రంగస్థలం నుంచి ప్రజాపాలన వేదికకుసర్పంచ్ గా కళాకారుడు తప్పట్ల ఎల్లయ్య ఘన విజయం

**తుంగతుర్తి, డిసెంబర్ 12,(ప్రజా జ్యోతి):**



యక్షగాన వేదికపై పాత్రలతో ప్రేక్షకులను అలరించిన కళాకారుడు, ఇప్పుడు ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ బాధ్యతలు చేపట్టారు. కళా సేవతో పాటు ప్రజాసేవ చేయాలన్న సంకల్పం ఆయనను ఎన్నికల రంగంలోనూ విజయవంతుడిని చేసింది. గురువారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల పరిధిలోని వెంపటి గ్రామ సర్పంచ్ గా తప్పట్ల ఎల్లయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...రంగ స్థలంలో నైపుణ్యం, ప్రజలతో ఉన్న అనుబంధం, గత పదేళ్లలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ చేసిన అభివృద్ధి ఈ విజయానికి ప్రధాన కారణమని అన్నారు. గ్రామాభివృద్ధి, కళాసంస్కృతి ప్రోత్సాహం, యువతకు అవకాశాలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని కొత్త సర్పంచ్ వెల్లడించారు. అన్ని పార్టీల నాయకుల సలహా సూచనలతో గ్రామస్తులు సహకారంతో ఈ గ్రామ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. నాకు ఇంత మెజార్టీ ఇచ్చి గెలిపించిన వెంపటి ప్రజానీకానికి పేరుపేరునా పాదాభివందనాలు తెలిపారు.

# అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సుడిగాలి పర్యటన

**గుండాల, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):**

స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుక్రవారం జిల్లా నాయకులతో కలిసి పలు గ్రామాలలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ప్రచారం ముగింపు దశకు చేరుతున్న వేళ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఆయన చేసిన ఈ పర్యటనకు గ్రామాల్లో విశేష స్పందన లభించింది. గుండాల మండలంలోని సీతారాంపురం, గురుజుబావి, కొమ్మాయిపల్లి, మరిపడిగ, మాసాన్ పల్లి, వెల్మజాల, రామారం, బ్రాహ్మణపల్లి, సుద్దాలు గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఎమ్మెల్యే ఐలయ్య పాల్గొని జనాలతో మమేకమయ్యారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న విస్తృత సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన ఆయన, ప్రతి గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై



హామీలు ఇచ్చారు. “గత ప్రభుత్వంలా మాటల ప్రభుత్వం కాదు%ా% మా ప్రభుత్వం చేతల ప్రభుత్వం. ఇప్పటికే ఆరు హామీలను పక్కాగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే” అని ఐలయ్య స్పష్టం చేశారు. గ్రామీణాభివృద్ధి మరింత వేగం పట్టాలంటే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ బలపడాలని, అందుకోసం కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆటో స్టీరింగ్ నుంచి గ్రామ స్టీరింగ్ వరకు సర్పంచ్ గా చరిత్ర సృష్టించిన ఆటో డ్రైవర్

**తుంగతుర్తి, డిసెంబర్ 12,(ప్రజా జ్యోతి):**

సాధారణ ఆటో డ్రైవర్ గా ప్రజలకు సేవ చేస్తూ వచ్చిన ఆయన, ఇప్పుడు గ్రామానికి నాయకుడయ్యారు. ప్రజల నమ్మకం, గౌరవం, ఆప్యాయం ఓట్ల రూపంలో వ్యక్తమవడంతో సర్పంచ్ పదవిని గెలుచుకున్నారు. గురువారం జరిగిన సాధారణ ఎన్నికల్లో మండల పరిధిలోని సంగెం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కలకోట్ల మల్లేష్ జనరల్ స్థానం అయినా దళిత బిడ్డ ఘనవిజయం సాధించారు. సందర్భంగా సర్పంచ్ గా గెలుపొందిన మల్లేష్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ...14 సంవత్సరాలుగా ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ గత ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా పోటీ చేసి 16 ఓట్లతో ఓడిపోయినప్పటికీ గ్రామంలో ఉన్న సమస్యలపై గ్రామస్తుల సహకారంతో వాటి పరిష్కారానికి ఎంతో కృషి చేశానని తెలిపారు. ప్రజా సేవలో కొనసాగుతూ నేడు జనరల్ స్థానం అయినప్పటికీ దళిత బిడ్డగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ నాకు అవకాశం ఇచ్చి గ్రామానికి పంపిస్తే ఈ గ్రామ ప్రజలు ఒక బిడ్డగా నన్ను ఆదరించి మంచి మెజార్టీ తో గెలిపించారని అన్నారు. వారందరికి నేను జీవితాంతం రుణపడి



ఉంటాను తెలిపారు. రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజల మధ్యే తిరిగిన నాకు గ్రామస్థుల సమస్యలు బాగా తెలుసనీ ఎమ్మెల్యే సహకారంతో ఈ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రతి ఇంటి సమస్యల పరిష్కారం తన లక్ష్యమని కొత్త సర్పంచ్ తన మొదటి స్పందనలో తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మారగాని వెంకటయ్య, సీనియర్ నాయకులు గౌతమ్ రెడ్డి, మహేందర్, వెంకట్ రెడ్డి, సైదులు, లింగన్న, రవి, మధు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాటూరూ అభివృద్ధికి కాంగ్రెస్ ముందు

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జన్నే సిద్ధులు**

**ఆలేరు డిసెంబర్ 12 ప్రజా జ్యోతి**



స్థానిక ఎన్నికలలో భాగంగా మాటూరు అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ముందుండి పనిచేస్తదని అందుకు ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జనే సిద్ధులు అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ ఓటు వేసి సర్పంచిగా ఆశీర్వదించినట్లయితే గ్రామంలో మంచినీటి సమస్య ఉండకుండా చూస్తానన్నారు. పార్టీలకు అతీతంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముందుంటునన్నారు. అందుకు ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, మహేష్, గణేష్ , శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఓటు వేసి ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కందుల స్వామి**

**ఆలేరు డిసెంబర్ 12 ప్రజా జ్యోతి**

స్థానిక ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కందుల స్వామి ఓటర్లను కోరారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి జరగాలంటే ఉంగరం గుర్తుపై ఓటు వేయాలన్నారు. గ్రామాల అభిరుచి కోసమే కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మల్కయ్య, మండల మహిళా అధ్యక్షురాలు ఝాన్సీ, దడిగా నవనీత పరశు రాములు, యేసయ్య, నర్సింలు, సిద్ధులు ,సమయ, మల్లికార్జున్ ,వెంకటేష్ ,స్వామి ,నాగేష్ ,రాజయ్య, మంజుల ,మల్లమ్మ, భాగ్యమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.




# వార్డు మెంబర్ గా గెలిపించండి

**మీ అమూల్యమైన ఓటు గౌను గుర్తుకే వేయండి**

**బుల్లి గుట్ట తండా 8వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రత్నవాత్ దేవోజి నాయక్**

దేవరకొండ, డిసెంబర్ 12(ప్రజా జ్యోతి ) టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన బొల్లిగుట్ట తండా 8వ వార్డు అభ్యర్థి రత్నవత్ దేవోజిని తన వార్డుకు సంబంధించిన ప్రజలు గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వార్డు సంబంధించిన సమస్యలను గ్రామంలోని సమస్యలను పై స్థాయిలోకి తీసుకెళ్లి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని ప్రజలకు హామీ ఇచ్చారు. తండాలలో చాలామందికి ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారు మొదటిసారి వార్డు మెంబర్గా పోటీ చేసినప్పుడు ఓటర్లు తనను ఎంతో ఆదరించారని అదే మాదిరి ఈసారి కూడా ఆదరించి ఆశీర్వదిస్తారని నమ్మకంతో ముందుకెళ్తున్నానని తెలిపారు.



# గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తా

**మీ అమూల్యమైన ఓటు గౌను గుర్తుకే వేయండి**

**అత్యధిక మెజార్టీతో గెలిపించండి**

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం ఆంజనేయులు యాదవ్ 4 వార్డ్ తిమ్మాపురం**

దేవరకొండ, డిసెంబర్ 12(ప్రజా జ్యోతి ) కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తిమ్మాపురం గ్రామ4వ వార్డు అభ్యర్థి నీలం ఆంజనేయులు యాదవ్ తన వార్డుకు సంబంధించిన ప్రజలు గెలిపించాలని గ్రామంలో ప్రచారం చేస్తూ ఓటర్లను అభ్యర్థించారు. వార్డు సంబంధించిన సమస్యలను గ్రామంలోని సమస్యలను పై స్థాయిలోకి తీసుకెళ్లి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజల్లో మమేకమై ప్రజలకు తోడుగా ఉంటూ




గ్రామ అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు. తమ వార్డు ఓటర్లు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదిస్తారని నమ్మకంతో ముందుకెళ్తున్నానని తెలిపారు.

# ఎమ్మెల్యే సహకారంతో సీతారాంపురం గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం..సర్పంచ్ అభ్యర్థి కాలి పద్మ వెంకన్న

**– 'ఉంగరం' గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**

**గుండాల, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):**

సీతారాంపురం గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంపూర్ణ సహకారంతో పని చేస్తానని సర్పంచ్ అభ్యర్థి కాలి పద్మ వెంకన్న తెలిపారు. శుక్రవారం గ్రామంలో ఆమె కుటుంబ సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ 'ఉంగరం' గుర్తుపై ఓటేసి



గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా కాలి పద్మ వెంకన్న మాట్లాడుతూ సీతారాంపురం గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయిస్తానని యువత కోసం క్రీడా ప్రాంగణం అభివృద్ధి ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు గ్రామంలో కొత్త వాటర్ ప్లాంట్ స్థాపన ప్రధాన వీధుల్లో సిసి రోడ్లు, మోరీలు, వీధి దీపాల ఏర్పాటు గ్రామ భద్రత కోసం సిసి కెమెరాల ఏర్పాటు మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు కొత్త పైపులైన్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలను ప్రాధాన్యతగా తీసుకుని అమలు చేస్తానని హామీ ఇచ్చారు. సీతారాంపురం అభివృద్ధి దిశగా ప్రజల ఆశలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

**ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా**

**మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేయండి**

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొర్ర శ్రీను నాయక్**

**దేవరకొండ, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):**

గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని, ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపించే బాధ్యత తనదేనని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొర్ర శ్రీను నాయక్ అన్నారు. పాత్రావత్ తండా టి గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు.గ్రామ ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తానన్నారు. ప్రజలు నమ్మకాలతో తనను అభ్యర్థిగా ముందుకు నడిపిస్తున్నారని, ఆ విశ్వాసం నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. తన ను అత్యధిక మెజార్టీతో ఉంగరం పై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు..




# నార్కట్ పల్లి మండలంలోని సర్పంచులు

నార్కట్ పల్లి, డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి): నార్కట్ పల్లి, మండలంలోని సర్పంచుల వివరాలు: నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్( కాంగ్రెస్), ఎల్లారెడ్డిగూడెం – ఎల్లెందుల కిట్టు( కాంగ్రెస్), చెరువుగట్టు – నేతకాని కృష్ణయ్య ( కాంగ్రెస్), బ్రాహ్మణ వెల్లంల – చిరుమర్తి ధర్మయ్య ( కాంగ్రెస్), అమ్మనబోలు – కొంపెల్లి సైదులు ( కాంగ్రెస్), జక్కలి పరమేష్ – ఔరవాణి( కాంగ్రెస్), చిన్న తుమ్మలగూడెం –బాత్క మణెమ్మ ( కాంగ్రెస్), చిప్పలపల్లి – బండ అంజి రెడ్డి( కాంగ్రెస్ ), గోపలాయపల్లి – మచ్చ జయసుధ ( కాంగ్రెస్), జువ్వి గూడెం – చింత అనిల్ కుమార్( కాంగ్రెస్), మాధవ ఏడవల్లి – కందగట్ల యాదిరెడ్డి ( కాంగ్రెస్), నెమ్మాని – కర్నాటి వెంకన్న( కాంగ్రెస్), షాపల్లి – ఏర్పుల మంజుల ( కాంగ్రెస్), తిరుమలగిరి– బోడ సత్యనారాయణ( కాంగ్రెస్), ఏనుగుల దోరి – రేగట్టే రజిత ( కాంగ్రెస్), దాసరి గూడెం – ఉప్పల వెంకటరెడ్డి ( కాంగ్రెస్), అక్కినపల్లి – చీర బోయిన నవ్య ( కాంగ్రెస్ రెబల్), మాంద్ర – దొండ రమేష్( కాంగ్రెస్ రెబల్ ), తొండలవాయి – చింత ప్రత్యూష ( కాంగ్రెస్ రెబల్ ), బాజకుంట– పల్ల గొర్ల నాగరాజ్ ( ఇండిపెండెంట్ ), పల్లెపాడు – సంగిశెట్టి రమణ ( సిపిఐ ), బెండలపాడు – ఒంగోలు పార్వతమ్మ ( బి ఆర్ ఎస్ ), కొండపాకన గూడెం – దాసరి మల్లేష్( బి ఆర్ ఎస్ ), నక్కలపల్లి – చిన్నెటి సత్తయ్య ( బి ఆర్ ఎస్ ), పోతినేనిపల్లి – ప్రజ్ఞ పురం ఉమా ( బి ఆర్ ఎస్ ), షేరు బావి గూడెం – బత్తుల అనంతరెడ్డి ( బి ఆర్ ఎస్ ), ఏపీ. లింగోటం – పనస సరోజ ( బి ఆర్ ఎస్ ), చిన్న నారాయణపురం – మెరుగు అనిత ( కాంగ్రెస్), చౌడంపల్లి– గంట స్వాతి ( విఆర్ఎస్ ) ఈ గ్రామాల సర్పంచులు నూతనంగా ఎన్నికయ్యారు.

# గ్రామ అభివృద్ధి కోసం పారదర్శకంగా పనిచేస్తా

**అధిక సంపాదన ఆశ లేదు**

**గ్రామ అభివృద్ధి లక్ష్యం**

**ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి**

**వైదోని వంపు సర్పంచ్ అభ్యర్థి నల్లగాసు కృష్ణయ్య**

**దేవరకొండ, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):**



గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని, ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపించే బాధ్యత తనదేనని బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నల్లగాసు కృష్ణయ్య అన్నారు. గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు.గ్రామ ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తానన్నారు. ప్రజలు నమ్మకాలతో తనను అభ్యర్థిగా ముందుకు నడిపిస్తున్నారని, ఆ విశ్వాసం నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రచార కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

**పేదవానిని ఆశీర్వదించండి**

**అభివృద్ధి చేసి చూపిస్తా**

**మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేయండి**

**బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కమిలి నాగార్జున నాయక్**

**దేవరకొండ, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):**

ఒక పేదవానిగా గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని, ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపించే బాధ్యత తనదేనని బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కమిలి నాగార్జున అన్నారు. గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు.గ్రామ ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తానన్నారు. ప్రజలు నమ్మకాలతో



తనను అభ్యర్థిగా ముందుకు నడిపిస్తున్నారని, ఆ విశ్వాసం నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రచార కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# మండలంలో అతి పిన్న వయసులో సర్పంచ్ పదవి వరించిన యువ నేత

**జనరల్ స్థానంలో సర్పంచిగా గెలిచిన దళిత బిడ్డ**

**తుంగతుర్తి, డిసెంబర్12,(ప్రజా జ్యోతి):**

గురువారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అతి చిన్న వయసులోనే సర్పంచ్‌గా అవకాశం దక్కించుకుని యువ నాయకుడు అందరి దృష్టిని ఆకర్షించాడు. మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో సర్పంచ్ రిజర్వేషన్ జనరల్ అయినప్పటికీ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలో భారీ మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి




చింతకుంట్ల మనోజ్ గెలుపొందాడు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ... 24 సంవత్సరాలకే బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా 6 సంవత్సరాలు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆశీస్సులతో కొనసాగినట్లు తెలిపారు. చిన్ననాటి నుండి నేను చేసిన సేవా కార్యక్రమాలే పార్టీలకు కులాలకు అతీతంగా నన్ను 30 సంవత్సరాలకే సర్పంచిగా గెలిపించిందని అన్నారు. ఇదే స్ఫూర్తితో గ్రామానికి సేవ చేస్తానని తెలిపారు. ప్రజాదరణ, సేవాస్ఫూర్తి, గ్రామాభివృద్ధిపట్ల ఉన్న కట్టుబాటు ఈ విజయానికి కారణమయ్యాయని స్థానికులు వెల్లడించారు. యువతకు ప్రేరణగా నిలిచే ఈ విజయంతో గ్రామ అభివృద్ధికి యువ సర్పంచ్ కొత్త దిశ నిర్దేశించనున్నాడని గ్రామ పెద్దలు నమ్మకం వ్యక్తం చేశారు.

# నూతన సర్పంచులకు సన్మానం

## మాజీ ఎమ్మెల్యే- చిరుమర్తి లింగయ్య

నార్కట్ పల్లి, డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి ):మండలంలోని కొండపాకగూడెం సర్పంచ్‌గా విజయం సాధించిన దాసరి మల్లేష్ యాదవ్, చౌడంపల్లి గంట స్వాతి వెంకట్ రెడ్డి,మరియు నూతన పాలకవర్గ సభ్యులు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వారికి శాలువాలు కప్పి, స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా అభివృద్ధి పనుల్లో అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప




సర్పంచ్ మేక వెంకట్ రెడ్డి, వార్డు మెంబర్లు కన్నెబోయిన మల్లేష్ యాదవ్, కొమ్మన బోయిన మల్లేష్ యాదవ్, సతీష్, నాయకులు మేక దశరథ రెడ్డి, భీష్మ చారి, జీడిమడ్ల యాదిరెడ్డి, ఎండి జానీ, నరసింహ చారి, జాకీర్, ఫెరోజ్, దాసరి సత్తయ్య పాల్గొన్నారు.

# ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్న నూతన బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్లు

**భువనగిరి,రూరల్ డిసెంబర్ 12**

(ప్రజాజ్యోతి)ఇటీవల,నూతనంగా బి ఆర్ ఎస్,పార్టీ,గ్రామ పెద్దలు భువనగిరి మాజీ సింగిల్విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి ని బిఎన్ తిమ్మాపురం గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ని లప్ప నాయక్ తండా గ్రామ పంచాయతీ,ఎన్నికల్లో గెలిచిన ధీరావత్ గాసిరామ్ వారి ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో మర్యాద పూర్వకంగా కలిసి పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా గెలిచిన సర్పంచ్,గాసిరాం ను రాజారాం ను వారితో పాటు ఉప సర్పంచ్



వార్డు మెంబర్ లను మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి, బిఎన్ తిమ్మాపురం గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి,ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట్ రెడ్డి చోక్ల తండా సర్పంచ్,రాజారాంని ప్రజలకు అందుబాటులో ఉండి బస్వాపురం, రిజర్వాయర్ లో ముంపునకు గురవుతున్న మన ముంపుగ్రామాల సమస్యలను మనకు రావాల్సిన నష్టపరిహారం లను ప్రభుత్వ సహకారంతో సాదించుకుని,మన మూడు గ్రామాల సర్పంచులు అందరం ఒక్కటై సమస్యలన్నింటినీ పరిష్కరిం చుకుందామని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లను కోరారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిటిసి ఉడుత శారదా ఆంజనే యులు,ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి,మోర నర్సి రెడ్డి దొంకేన అశోక్ గౌడ్ వళ్ళందస్ పరమేష్,మోర రాంరెడ్డి నకిరేకంటి నర్సింహ,మాజీ సర్పంచ్ అన్నెపు రాములు, ఎండీ,బాబా,రావుల మహిపాల్ నకిరేకంటి రాము బిఎన్ తిమ్మాపురం లప్పనాయ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభం సహకారంతో జగత్‌పల్లిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా

**- కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గీతా మహేష్ యాదవ్**

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):**

మండలంలోని జగత్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఇటమోని గీతా మహేష్ యాదవ్ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజల్ని కలిసి ఉంగరం గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ప్రచారంలో గీతా మహేష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతాను. ప్రజలు నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాను అని తెలిపారు. గ్రామంలో ఎక్కువకాలంగా




పెండింగ్‌లో ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రెయినేజ్, సీసీ రోడ్లు, లైటింగ్ వ్యవస్థ, వైద్య సదుపాయాల మెరుగుదల వంటి సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రచారానికి తెర.. మొదలైన ప్రలోభాల ఎర..!

**మిర్యాలగూడ, డిసెంబర్ 12,( ప్రజాజ్యోతి ):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో రెండవ దశ పోలింగ్ జరగనున్న మిర్యాలగూడ నియోజకవర్గంలో శుక్రవారంతో ప్రచారానికి తెర పడగా.. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు ప్రలోభాలకు తెర లేపారు. సర్పంచులుగా,వార్డు సభ్యులుగా వివిధ రాజకీయ పక్షాల మద్దతు బరిలో నిలిచిన అభ్యర్థులు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఓట్లు రాబట్టుకునేందుకు పలు రకాల హామీలు ఇస్తూ, బరువు తెచ్చుకున్న ప్రేమతో అన్న, అక్క,చెల్లి, తమ్మి,బాబాయ్, మామయ్య అంటూ వరుసలు కలుపుతూ ఎదురైన ప్రతిసారి వంగి వంగి దండాలు పెడుతూ ఓట్లను అభ్యర్థించిన అభ్యర్థులు చివరి అంకంగా రకరకాల వస్తువులు నగదు ఇస్తూ ప్రలోభాలకు తెర లేపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే గత నాలుగు రోజులుగా ఇంటింటికి నిత్యం మద్యం, మహిళల కోసం కూల్డ్రింక్స్ బాటిల్లు పంపిణీ చేస్తూ వస్తున్న అభ్యర్థులు,గట్టి పోటీ ఉన్న మేజర్ గ్రామపంచాయతీలలో ఓటుకు 500 నుండి 2వేల రూపాయలు ఇచ్చేందుకు అభ్యర్థులు వెనుకాడటం లేదు. మరికొన్నిచోట్ల చీరలు,రైస్ కుక్కర్లు, ఇతర గృహోపకరణాలు బహుమతులుగా అందజేస్తు ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఇతర ప్రాంతాలలో ఉన్న ఓటర్లకు నగదు కానుకలతో పాటు రానుపోను రవాణా ఖర్చులు



అందజేస్తున్నట్లు సమాచారం. నియోజకవర్గంలో ప్రధానంగా కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల మధ్య హోరా హోరీగా పోటీ నడుస్తుండగా రెండు పార్టీలు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ అధికార పార్టీ నాయకులు ప్రచారంలో దూసుకెళ్తుండగా, గత పది ఏళ్లలో తాము రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశామని బిఆర్ఎస్ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారు. ఈనెల 14 తో ఓటర్లు అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు.

# చివరి రోజు హోరెత్తిన ప్రచారం

## సుడిగాలి పర్యటనలతో అధికార,విపక్ష నాయకులు







**మిర్యాలగూడ, డిసెంబర్ 12,( ప్రజాజ్యోతి )**

: స్థానిక సంస్థల రెండవ దశ ఎన్నికల్లో ప్రచారం చివరి రోజు అయిన శుక్రవారం అధికార విపక్షాలకు చెందిన నాయకులు సుడిగాలి పర్యటనలతో పలు గ్రామాల్లో ప్రచారాన్ని హోరెత్తించారు. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపును భుజాన వేసుకుని ఇప్పటికే పలు గ్రామాలలో ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. శుక్రవారం రోజు ఎమ్మెల్యే బిఎల్ఆర్ మిర్యాలగూడ దామరచర్ల మాడుగుల పల్లి వేములపల్లి అడవిదేవులపల్లి మండలాలలో పలు గ్రామాలలో అభ్యర్థులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, సిపిఎం పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, బిజెపి కి చెందిన నాయకులు సాధినేని శ్రీనివాస్ రావు లు కూడా పలు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారం చివరి రోజు నాయకులు రావడంతో గ్రామాలలో భారీ ఎత్తున జన సమీకరణ చేసి ర్యాలీలు నిర్వహిస్తూ ప్రచారాన్ని హోరెత్తించారు.

## ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే ఉపేక్షించేది లేదు**

**కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి హెచ్చరిక**

**కోదాడ టౌన్, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):**

కోదాడ మండలంలో రేపు జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే, వారిపై కఠిన చర్యలు తప్పవని కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం వారి కార్యాలయంలో మాట్లాడుతూ ?పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను బెదిరించడం, డబ్బు లేదా మద్యం పంపిణీ చేయడం, గుంపులుగా తిరగడం వంటి ఎన్నికల నిబంధనలకు విరుద్ధమైన చర్యలను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఓటర్లు నిర్భయంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. కౌంటింగ్ అనంతరం ఎటువంటి ర్యాలీలకు, విజయోత్సవ సంబరాలకు అనుమతి లేదని గెలిచిన ఓడిన అభ్యర్థులు ఎవరి ఇళ్లకు వారు వెళ్లిపోవాలని తెలిపారు. ఎన్నికల కోడ్ ఈనెల 17 వరకు ఉన్నందున ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే రౌడీ షీట్లు ఓపెన్ చేస్తామన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## కాపుగల్లులో ఎగిరేది కాంగ్రెస్ జెండానే: మాజీ సర్పంచ్ తొండపు సతీష్

**కోదాడ టౌన్, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):**

కాపుగల్లు గ్రామంపై మరోసారి కాంగ్రెస్ జెండా ఎగురబోతోందని డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ తొండపు సతీష్ లు స్పష్టం చేశారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బాల బోయిన లింగారావును గెలిపించాలని గ్రామంలో గడపగడప ప్రచారంలో పాల్గొన్న ఆయన ప్రజలను పలకరిస్తూ మాట్లాడారు.గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం పెంచుకున్నారని, తమ పాలనలో చేసిన అభివృద్ధి పనులే ప్రజలకు నమ్మకాన్ని కలిగించాయని ఆయన పేర్కొన్నారు. "కాపుగల్లు కాంగ్రెస్ బస్తీ. ఇక్కడ ఎప్పటికీ కాంగ్రెస్‌కే ప్రజలు ఆశీర్వాదం అందిస్తారు" అని ధీమా వ్యక్తం చేశారు.ప్రజల సమస్యలను ఇంటింటికీ వెళ్లి ఆవగాహన చేసుకుని, వాటి పరిష్కారానికి పార్టీ తరపున కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ నేతృత్వం తప్ప మరో మార్గం లేదని



గ్రామస్తులకువివరించారు.ప్రచారంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించండి

**కాంగ్రెస్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**



**సంస్థాన్ నారాయణపురం,**

డిసెంబర్ 12, (ప్రజాజ్యోతి) : ఉంగరం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కోరారు. శుక్రవారం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. అనంతరం కూరగాయల అంగడిలో ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. కూరగాయలు కొనుగోలు, అమ్మకాలు చేస్తున్న మహిళలను ఓటు వేయాలని అభ్యర్థించారు. తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని వివరించారు. అధికార పార్టీ అండగా ఉందని అభివృద్ధి పను లు జరుగుతాయని తెలిపారు. వీరి వెంట సిపిఐ జిల్లా నాయకుడు బచ్చనగొని గాలయ్య యాదవ్ పలువురు వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకుల పాల్గొన్నారు.

## మోసపూరిత మాటలు నమ్మి మోసపోకండి

**మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**

ఆలేరు డిసెంబర్ 12 ప్రజా జ్యోతి

కాంగ్రెస్ పార్టీ మోసపూరితపు మాటలు విని గ్రామాలలో ఓటర్లు మోసపోకూడదని మాజీ డిసిజిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఓటర్లను విజ్ఞప్తి చేశారు. శుక్రవారం యాదాద్రి బోనగిరి జిల్లా మోట కొండూరు మండలం మాటూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి 420 హామీలు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కరిని పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఇస్తానన్న మాట ఎటు పోయిందని ప్రశ్నించారు. రైతుబంధుకు ఎగనాము పెట్టారన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కనబడుతుంది అన్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న గ్రామాలలో తట్టెడు మట్టి కూడా తీయకపోవడం బాధాకరమన్నారు. గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి సిసి రోడ్లు ,అండర్ డ్రైనేజీ ఇంటింటికి మంచినీళ్లు రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీకి ఉందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కరెంటు కోత పెడుతుందన్నారు అది రైతులు గమనించుకోవాలన్నారు. మోసపోయి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే



రాష్ట్రంలో కెసిఆర్ ని కోల్పోయినట్లు అవుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దడిగ సత్యనారాయణ కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల స్వామి, మాజీ సర్పంచ్ స్వప్న స్కైలాబ్ రెడ్డి, అంబాల హరీష్, భాస్కర్, సత్యనారాయణ, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విడిచి బీఆర్ఎస్‌లో చేరికలు



**ఆత్మకూర్, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):**

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కొండపల్లి ముత్యాల పెద్ద కుమారుడు కొండపల్లి నరసింహ కుటుంబ సభ్యులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హరీష్, సంజయ్, అలాగే పార్టీ కార్యకర్త కొండపల్లి అబ్బ సాయిలు ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరిక కార్యక్రమంలో బీసు ధనలక్ష్మి, చందర్ గౌడ్ పాల్గొని నూతన సభ్యులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్, పట్టణ విద్యార్థి నాయకులు ఎండి అహ్మద్, ఎడవెల్లి శ్రీహరి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మంత్రి లతా స్వామి**



**ఆలేరు డిసెంబర్ 12 ప్రజా జ్యోతి**

గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఏమి చేయలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే అభివృద్ధి సాధ్యపడుతుందని పార్టీ సర్పంచ్ అభ్యర్థి మంత్రి లతా స్వామి అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని తేరాల గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భూపాల్ రెడ్డి , శ్రీకాంత్ ,రాములు ,వెంకటేశు, శ్రీహరి, శ్రీను ,కిరణ్, ప్రసాద పాల్గొన్నారు.

# కొలనుపాక సర్పంచ్ కి సన్మానం

**ఆలేరు డిసెంబర్ 12 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామ నూతన సర్పంచిగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన బెదర బేధర పోయిన యాకమ్మ వెంకటేష్ గెలుపొందడంతో పార్టీ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు జంగస్వామి, మాజీ సర్పంచ్ లక్ష్మీప్రసాద్ రెడ్డి,ఎదునూరి భాస్కర్, తోడేటి నరేందర్, గుర్రాల బాలరాజు, శంకరయ్య ,సిద్దిరాజు ,సురేందర్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# జే.ఎం.జే స్కూల్లో దంత ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన శిబిరం

**ఆలేరు డిసెంబర్ 12 ప్రజా జ్యోతి**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని జే.ఎం.జే ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ సిస్టర్ జయ భార్గవి అధ్యక్షతన దంత ఆరోగ్య అవగాహన కార్యక్రమం గురువారం ఘనంగానిర్వహించబడింది.విద్యార్థుల్లో దంతాల పరిరక్షణ ప్రాముఖ్యతపై చైతన్యం కల్పించేందుకు డెంటల్ డాక్టర్ శిరీష ప్రత్యేకంగా ఈ శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ శిరీష విద్యార్థులతో మాట్లాడుతూ చిన్న వయస్సులోనే పళ్లను ఎలా సంరక్షించుకోవాలి,ఏ కారణాల వల్ల పళ్లు దెబ్బతింటాయి,దంత కృమి ఎలా ఏర్పడుతుంది,ప్రతిరోజూ ఉదయం రాత్రి తప్పనిసరిగా బ్రష్ చేయడం ఎందుకు అవసరం వంటి అంశాలను వివరించారు.ప్రొజెక్టర్ సాయంతో పళ్లు దెబ్బతిన్నప్పుడు ఎలా కనిపిస్తాయి,వాటి వల్ల కలిగే సమస్యలు,వాటిని నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను స్పష్టంగా చూపించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ సిస్టర్ జయ భార్గవి మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యకరమైన అలవాట్లు అలవరుచుకోవడం అత్యంత ముఖ్యమని,ముఖ్యంగా దంత ఆరోగ్యం భవిష్యత్తు శారీరక ఆరోగ్యానికి బలమైన పునాది వంటిదని పేర్కొన్నారు.పాఠశాలలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ అగ్నిస్,సిస్టర్ గీత,సిబ్బంది నసీం బాను,గంగదారి శ్రావణ్ కుమార్,అంకం రాము,భవాని,సుధా రాణి,విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు గుండాల మండలంలో సుడిగాలి పర్యటన

**– "గ్రామాలు మారాలంట నాయకత్వం కాంగ్రెస్ కావాలి!" ఐలయ్య సుడిగాలి పిలుపు**





**గుండాల, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):**

ప్రజాపాలన బలోపేతం ద్వారానే గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆయన గుండాల మండలంలోని బుజ్జి బావి, వెల్మజాల, కొమ్మాయిపల్లి, సీతారాంపురం, మరిపడిగా, మాసాన్ పల్లి, రామారం, బ్రాహ్మణపల్లి, సుద్దాల, అనంతారం గ్రామాలలో పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరిపడిగా గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, "ప్రజా పాలనలోనే అభివృద్ధి%–%సంక్షేమాలు జరిగేలా మా ప్రభుత్వం కృషి చేస్తోంది. మహిళలకు అన్ని రంగాల్లో మొదటి ప్రాధాన్యత ఇస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించాము" అని అన్నారు. గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ధ్యాప కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు ఏలూరి రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి కొలుకొండ యాదగిరి, సంఘీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

**– మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):**

మండలంలోని పిలాయిపల్లి, జగత్‌పల్లి, పెద్దగూడెం, జూలూరు, కప్రాయపల్లి, పెద్ద రావులపల్లి, గౌస్కొండ, రామలింగంపల్లి, ఇంద్రియాల, దంతూరు, జూబ్లిక్‌పల్లి, కనుముక్కల, భీమనపల్లి, జలాల్‌పూర్ గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీ సర్పంచ్, వార్డ్ సభ్యుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి. కేసీఆర్ అయామ్‌లో తెలంగాణ అభివృద్ధి సాధించింది. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు. అందువల్ల బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి అని విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులు కలకొండ సుమలత శ్రీకర్ , ఫకీరు ఇందిరా సుధాకర్ రెడ్డి, వట్టిపెల్లి బాలరాజు, రాగిరి నర్మదా సత్యనారాయణ, పూల శేఖర్, ధరావత్ వెంకటేష్ నాయక్, లింగాల మధు, మండల రేనమ్మ శంకరయ్య, బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, ఆర్లకావ్య వెంకటేష్, చుక్క మంజుల, కర్నాటి వరలక్ష్మి పాండు, వరలక్ష్మి పాండు, శాపాక లింగస్వామి, వార్డ్ అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజాసేవే ధ్యేయం.. అభివృద్ధి నా బాధ్యత :సురుగు గౌరీ శ్రీనివాస్

ప్రభుత్వ పథకాలు అందరికీ చేరేలా కృషి చేస్తానని హామీ

చౌటుప్పల్, డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి )

దేవలమ్మ నాగారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం తన ధ్యేయమని, ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే సేవకురాలిగా పనిచేసి ప్రజల రుణం తీర్చుకుంటానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సురుగు గౌరీ%–%శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆమె వార్డు అభ్యర్థులతో కలిసి గ్రామంలో విస్తృతంగా



గడపగడపకు తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ%ా%



గ్రామ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు. మహిళా అభ్యర్థిగా ఆదరించి ఓటు వేసి గెలిపించాలని గ్రామస్తులను కోరారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా దేవలమ్మ నాగారం అభివృద్ధి సాధించలేదని పేర్కొన్నారు. ప్రజలు తనకు అవకాశమిస్తే గ్రామంలోని నెలకొన్న సమస్యలకు శక్తి వంచన లేకుండా కృషి చేసి శాశ్వత పరిష్కారం చూపుతానని గౌరీ హామీ ఇచ్చారు. మౌలిక వసతుల మెరుగుదలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటానని ఆమె తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం నిస్వార్థంగా సేవ చేసే భాగ్యం కల్పించాలని ఓటర్లను గౌరీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాల్గొన్నారు

# నేను గెలుస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

సర్పంచ్ అభ్యర్థిగా.మీ ముందుకు వస్తున్నాను

–షేక్ రహీముద్దీన్

నేరేడుచర్ల డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):

గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ అదరించాలని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి రహీముద్దీన్ కోరారు.మండలంలో సోమవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థినిగా మీ ముందుకు వస్తున్నాను ప్రజలందరూ కలిసి నన్ను గెలిపించాలని బి.ఆర్.ఎస్ పార్టీ ఐదు సంవత్సరాలు అభివృద్ధి చేసింది ఏమీ లేదని ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలైన ఆరు గ్యారంటీల అమలు,ఉచిత విద్యుత్,సన్నబియ్యం,వరి మద్దతు ధర,బోనస్,రుణమాఫీ,మహిళలకి వడ్డీలేని రుణాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.గ్రామంలో త్రాగు నీటి సౌకర్యం, రోడ్లు,సైడ్ డ్రెయినేజీ,అంతర్గత రోడ్ల నిర్మాణం చేపడుతానని,వీధి దీపాలు ఏర్పాటు చేసి గ్రామాన్ని స్వచ్ఛ పరిశుభ్రతగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్లు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు



# ధర్మారెడ్డిపల్లి గ్రామాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేస్తా

– బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సామ రవీందర్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి)

మండలంలోని ధర్మారెడ్డిపల్లి గ్రామాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సామ రవీందర్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సామ రవీందర్ రెడ్డి, ధర్మారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తన అభివృద్ధి దృక్పథాన్ని వెల్లడించారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆయన, ప్రజలు తనపై నమ్మకం ఉంచి భారీ మెజారిటీతో ఆశీర్వదించాలని అన్నారు. మౌలిక



వసతులు, శుభ్రత, మంచినీటి సదుపాయం, విద్యా, వైద్య రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ ప్రచారంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గంలో.. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి షాక్ ఇచ్చిన మండల కేంద్రాలు..?

మునుగోడు, మర్రిగూడ మండల కేంద్రాలలో ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలుపు

నాంపల్లి మండల కేంద్రం లో బిఆర్ఎస్, గట్టుప్పల్ మండల కేంద్రంలో కాంగ్రెస్

చండూరు మండలంలో బిఆర్ఎస్ ఆధిపత్యం

మూడో విడతలో నైనా ఫలితాల తీరుమారేనా

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 12, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండల కేంద్రాలు లోని ఫలితాలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి షాక్కునిచ్చాయి. గత రెండు సంవత్సరాలుగా మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పనితీరుకు ఫలితాలు నిదర్శనమా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. మునుగోడు నియోజకవర్గం లో ఐదు మండలాలలో మొదటి విడత ఎన్నికలు జరిగాయి. అందులో చండూరు మున్సిపాలిటీ కావడంతో అక్కడ ఎన్నిక జరగలేదు. కానీ మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ తన ఆధిత్యాన్ని కొనసాగించింది. మిగిలిన నాలుగింటిలో మునుగోడు, మర్రిగూడ మండల కేంద్రాలలో ఇండిపెండెంట్ అభ్యర్థులు పాలకూర నరసింహ, వీరమల్ల శిరీషలు గెలుపొంది కాంగ్రెస్ కు షాక్కునిచ్చాయి. నాంపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ తన పట్టును నిలుపుకోగా, గట్టుప్పల్ మండల కేంద్రం లో మాత్రమే కాంగ్రెస్ పార్టీ గెలుపొందింది. మునుగోడు నియోజకవర్గ కేంద్రం కావడం, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ అక్కడే ఉండడం, నిత్యం అక్కడి ప్రజలతో పార్టీ నాయకులతో రాజగోపాల్ రెడ్డి కలిసి మెలిసి పనిచేస్తున్న ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా రావడంతో కాంగ్రెస్ శ్రేణులను నిరాశకు గురి చేస్తున్నది. కేవలం ఇండిపెండెంట్ అభ్యర్థి అత్యధిక మెజార్టీని సాధించడం పట్ల ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకింత షాకు గురైనట్లుగా తెలుస్తుంది. నియోజకవర్గ వ్యాప్తంగా 103 గ్రామ పంచాయతీలలో ఎన్నికలు జరగగా కాంగ్రెస్ పార్టీ కేవలం 57 సర్పంచ్ స్థానాలను గెలుపొందింది, బిఆర్ఎస్ 29, ఇండిపెండెంట్లు ఏడు స్థానాలు, బిజెపి నాలుగు, సిపిఐ 2, సిపిఎం ఒక సర్పంచ్ స్థానాలలో గెలుపొందాయి. మునుగోడు నియోజకవర్గంలోని సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలలో మూడో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడతలో అనుకున్న ఫలితాలు రాకపోవడంతో మూడో విడత ఎన్నికలపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తున్నట్లుగా కాంగ్రెస్ వర్గాల ద్వారా తెలుస్తుంది.

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమస్యలు పట్టించుకోదని అపవాదు

మునుగోడు ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎన్నికై రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదనే అపవాదు ప్రజలలో వినిపిస్తున్నది. ఎమ్మెల్యేగా గెలిచిన సమయం నుంచి నియోజకవర్గ సమస్యలపై సమీక్షలు నిర్వహించినా వాటి పరిష్కారానికి చర్యలు లేకపోవడంతో ప్రజలు కొంత నిరాశకు గురి అవుతున్నారు. తనకు మంత్రి పదవి లభిస్తే నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసుకోవచ్చని ఆలోచనతో ఉన్న రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి లభించక నిరాశే ఎదురవుతున్నది. దీనితో గ్రామాలలో అభివృద్ధి పనులు, సమస్యలు పరిష్కారం కాక ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కొంత దూరం అవుతున్నట్లుగా ఎన్నికల ఫలితాలను బట్టి స్పష్టం అవుతున్నది. ప్రత్యేకంగా చిన్నచిన్న గ్రామాలలో పట్టు నిలుపుకున్న మండల కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుగాలి వీస్తుండడం కొంత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు నిరాశను మిగిలిస్తున్నదని ప్రచారం జరుగుతున్నది. రెండేళ్లుగా ఎన్నికల్లో కష్టపడి పని చేసిన నాయకులకు నామినేటెడ్ పదవులు, రాజకీయ పదవులు సైతం రాకపోవడం కొంత నిరాశను కలిగిస్తున్నట్లుగా తెలుస్తుంది. మూడో విడతలో సంస్థాన్ నారాయణపురం మండలం పూర్తిగా, చౌటుప్పల్ మున్సిపాలిటీ తప్ప మిగిలిన గ్రామాలలో ఎన్నికలు జరగనున్నాయి. ఆయా గ్రామాలలో కూడా ఎలాంటి ఫలితాలు వస్తాయో వేచి చూడాల్సిందే.

# గ్రామ అభివృద్ధి నా ధ్యేయం : మాచర్ల ప్రమీల సంతోష్ కుమార్

### శక్తి వంచన లేకుండా నిస్వార్థంగా సేవ చేస్తానని హామీ





చౌటుప్పల్, డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి ) కొయ్యలగూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మాచర్ల ప్రమీల%-%సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆమె వార్డు అభ్యర్థులతో కలిసి ఇంటింటా ప్రచార నిర్వహించి బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా అందిస్తానని అని అన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున, అభివృద్ధి నిధులను సమకూర్చి గ్రామాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకువచ్చే బాధ్యత తనదేనని ప్రమీల హామీ ఇచ్చారు. శక్తి వంచన లేకుండా, నిస్వార్థంగా ప్రజల సంక్షేమం కోసం పనిచేయడం తన ధ్యేయమని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నన్ను ఆదరించండి గ్రామ సమస్యలు పరిష్కారం చేస్తా

### బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

### సర్వేల్ టిఆర్ఎస్ అభ్యర్థి నలపరాజు పద్మ స్వామి

**సంస్థాన్ నారాయణపురం , డిసెంబర్ 12, (ప్రజాజ్యోతి) :**

సర్వేల్ గ్రామ సర్పంచ్ గా తనని గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నలపరాజు పద్మ స్వామి కోరారు. సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామంలో శుక్రవారం నలపరాజు పద్మ స్వామి కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుకు ఓటెయ్యాలని వారు కోరారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి ఆడబిడ్డల ప్రజాసేవ చేస్తానని సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే ప్రజాసేవకు అంకితం అవుతానని, ఎప్పటికప్పుడు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండేలా చూస్తానని హామీ ఇచ్చారు. రోడ్డు మరమ్మత్తులు, డ్రైనేజీ వ్యవస్థ మరమ్మత్తులు చేయిస్తానని ఆమె తెలిపారు. బ్యాట్ గుర్తుకు ఓటేసి అవకాశం కల్పిస్తే నాణ్యమైన పరిపాలన ప్రజలందరికీ అందిస్తానని ఆమె భరోసా ఇచ్చారు.



# గ్రామ అభివృద్ధికి ఉంగరం గుర్తుకు ఓటు వేయండి : కొండ హారిక

### ప్రజల సమస్యలకు ప్రత్యక్ష పరిష్కారం చూపిస్తా

చౌటుప్పల్, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) దేవలమ్మ నాగారం గ్రామంలో నిజమైన మార్పును తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొండ హారిక విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు.శుక్రవారం దేవలమ్మ నాగారం గ్రామంలో వార్డు సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి గడపగడపకు తిరుగుతూ, ప్రజలను ఉంగరం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. గ్రామస్తులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారుఈ సందర్భంగా హారిక విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టకుండా, పారదర్శకంగా పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి నిర్ణయంలోనూ గ్రామ ప్రజల భాగస్వామ్యాన్ని తీసుకుంటానని స్పష్టంగా తెలిపారు. గ్రామస్తులు తమ ఓటు హక్కును వినియోగించుకుని,తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ పార్టీ కూడా పాల్గొన్నారు



# నకిలీ ఓట్ల నివారణ ఇలా..

**నిడమనూరు,డిసెంబర్ 12(ప్రజాజ్యోతి):**

పంచాయతీ ఎన్నికల్లో నకిలీ ఓట్లు వేయకుండా అసలైన ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంది. ఓటు హక్కు వినియోగించుకునే వారు తప్పకుండా ఏదైనా గుర్తింపు కార్డును చూపించాలని ఎన్నికల సంఘం సూచించింది. ఓటు వేసిన వారు తిరిగి ఓటు వేయకుండా ఉండేందుకు వారి వేలుపై సిరాచుక్క వేయనున్నారు. ఎన్నికల సంఘం జారీ చేసిన ఓటరు గుర్తింపు కార్డు అందుబాటులో లేని పక్షంలో ఓటరు ఫోటోతో కూడిన గుర్తింపు కార్డును చూపించాల్సి ఉంటుంది. ఓటరు గుర్తింపు కార్డులో చిన్న పొరపాట్లను పట్టించుకోవద్దని ఎన్నికల సంఘం సూచించింది. ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే ప్రతీ ఓటరు వేలికి సిరా చుక్క వేస్తారు. ఒక్కసారి ఓటు వేసిన ఓటరు మళ్లీ అదే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోకుండా నివారించేందుకు సిరాచుక్క వేస్తారు. ఓటు వేసిన ఓటరు ఎడమ చేతి చూపుడు వేలుకు ఈ సిరాగుర్తు వేయనున్నారు. చూపుడువేలు లేని వారికి ఎడమచేతి మధ్యవేలికి వేస్తారు. ఆ వేలు కూడా లేనివారికి ఉంగరం వేలుకు, నాలుగు వేళ్లూ లేని పక్షంలో చిటికనవేలుకు.. ఎడమచేయి లేని వారికి కుడిచేయి చూపుడు వేలుకు వేస్తారు. ఆ వేలు లేనిపక్షంలో మధ్యవేలు, ఉంగరం వేలు, చిటి కెన వేలు ఉపయోగిస్తారు. రెండు చేతుల వేళ్లు లేని వారికి వేళ్ల మొదలు, మధ్య భాగంలో.. అసలు చేతులే లేని పక్షంలో ఎడమ చెంపకు సిరాగుర్తును పెట్టాలని ఈసీ నిర్ణయించింది.



# ఆశీర్వదించండి.. అభివృద్ధే నా లక్ష్యం

**పోచంపల్లి, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):**



మండలంలోని మెహర్ నగర్ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సిలివేరు లక్ష్మయ్య తన ప్రధాన లక్ష్యం గ్రామ అభివృద్ధి అని చెప్పారు. ఆయన మాటల ప్రకారం, గ్రామంలో పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తిచేస్తామన్నారు. అలాగే, జలాల్పూర్-మెహర్ నగర్ మధ్య వంతెన నిర్మాణం, బస్సు సేవలను పునరుద్ధరించడం తన ప్రాధాన్యాలుగా పేర్కొన్నారు. గ్రామ ప్రజలను "కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి" అని ఆయన కోరారు.

# ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన పద్మశాలీ కులస్తులకు సన్మానం....



రాజాపేట, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)

రాజాపేట లోని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం శుక్రవారం స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన పద్మశాలీ కులస్తుల ప్రజాప్రతినిధులను సత్కరించి అభినందించారు. అధ్యక్షులు చిన్నం వెంకటరమణ ఆధ్వర్యంలో కార్యవర్గం సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సింగారం గ్రామ సర్పంచిగా ఎన్నికైన కొండ ప్రమీల పాండరి , రాజపేట వార్డు సభ్యులుగా ఎన్నికైన ఆడేపు గణేష్,బిర్రు రమ సురేష్, బొద్దుల చక్రపాణి, పొట్ట చంద్రశేఖర్ లను చేనేత శాలువాలతో, పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. పద్మశాలీ కులస్తుల ఐక్యతతోనే సాధ్యమైందని పలువురు అన్నారు. రాజాపేట లో అధ్యక్షులు చిన్నం వెంకటరమణ ఆధ్వర్యంలో సమిష్టి కృషితో పద్మశాలి కులస్తుల ఇద్దరు వార్డు సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

### నాంపల్లి సర్పంచ్ గా నక్క చంద్రశేఖర్ గెలుపు

నాంపల్లి,డిసెంబర్,12(ప్రజా జ్యోతి):మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా నాంపల్లి మండలంలో గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలో సర్పంచ్ గా బీఆర్ఎస్ బలపరిచిన నక్క చంద్రశేఖర్ విజయ కేతనం ఎగురవేశారు. తన సమీప ముగ్గురు ప్రత్యర్థులపై గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పూల వెంకటయ్య ప్రధాన పోరులో నిలిచారు. చివరి వరకు ఉత్కంఠమైన పోరులో గ్రామ ప్రజల తీర్పులో నక్క చంద్రశేఖర్ విజయం సాధించారు. దీంతో సర్పంచ్ అనుచరులు గ్రామంలో టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. తన విజయానికి సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.



# మునుగోడు సర్పంచ్ గా పాలకూరి రమాదేవి నరసింహ అధిక మెజార్టీతో గెలుపొందారు



**మునుగోడు డిసెంబర్,12(ప్రజా జ్యోతి):**

మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మునుగోడు మండలంలో గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలో సర్పంచ్ గా స్వతంత్ర అభ్యర్థిగా విజయ కేతనం ఎగురవేశారు. తన సమీప ముగ్గురు ప్రత్యర్థులపై గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పై ప్రధాన పోరులో నిలిచారు. చివరి వరకు ఉత్కంఠమైన పోరులో గ్రామ ప్రజల తీర్పులో పాలకూరి రమాదేవి నరసింహ ఘనవిజయం సాధించారు. దీంతో సర్పంచ్ అనుచరులు గ్రామంలో టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. తన విజయానికి సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# అర చేతిలో పొద్దు పొడుపు

## భర్త మార్గమే తన సన్మార్గం అని నమ్మింది

## రజాకార్ ఉద్యమంలో భర్త వెంటే తను

## చివరి శ్వాస విడిచే వరకు ఎర్ర జెండా నీడలోనే

## కామ్రేడ్ తొట్ల మల్లమ్మకు నివాళులు

**నూతనకల్.. 13 డిసెంబర్, ప్రజా జ్యోతి:**

చదువు రాదు.. బలపం పట్టి పలక మీద రాయలేదు.. పుస్తకం పట్టి చదవలేదు.. తెలంగాణ సాయుధ పోరట యోధుడు తన భర్త తొట్ల మల్సూరు చెయ్యి పట్టి నడిచింది.. ఉద్యమంలో పేదల జీవితాలను చదివింది.. తన భర్త తొట్ల మల్సూరు వెంట అడుగులో అడుగులేస్తూ విప్లవ పాఠాలు నేర్చింది.. అర చేతిలో పొద్దు పొడుపుకు విప్లవం నేర్పింది.. ఎగిరే ఎర్రని జెండాలో వెలుతురు చిమ్మే చుక్కలకు విప్ల మెరుపులు అద్దింది.. ఎర్రని జెండాలో చుక్కై పల్లెకు వెలుగులు పంచడానికి నింగికెగిసింది కామ్రేడ్ తొట్ల మల్లమ్మ.. నేడు ఆ విప్లవ కెరటం నేల రాలింది.. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన తొట్ల మల్లమ్మ శుక్రవారం తుది శ్వాస విడిచారు.. ప్రస్తుత మద్దిరాల మండల పరిధిలోని పోలుమల్ల గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించింది కామ్రేడ్ మల్లమ్మ.. చిన్న వయసులోనే చిల్పకుంట్ల గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకుడు తొట్ల మల్సూరును వివాహమాడి భర్త అడుగులో అడుగయ్యి నడిచింది.. నాటి రజాకార్ ఉద్యమంలో కీలక పాత్ర పోసించిన తన భర్త మార్గమే తన సన్మార్గమని నమ్మింది.. భర్త అడుగుజాడల్లో నడుస్తూ పోరాట మార్గంలో అలుపెరగని పయనం చేస్తూ ఎర్ర జెండాను పట్టి నడిచింది మల్లమ్మ.. భర్తతో పాటు ఉద్యమంలో కీలకంగా పని చేస్తూనే పార్టీ అభ్యున్నతికి రాష్ట్ర, జాతీయ మహా సభలకు కూడా హాజరయ్యింది మల్లమ్మ.. 1999 మార్చి 11 తారీకు నాడు తన భర్త తుది శ్వాస విడిచినప్పటికీ.. నేటికి ఆ ఎర్ర జెండా నీడలోనే సాధారణ జీవితం గడిపింది.. ప్రస్తుతం ఆమె వయసు 93 ఏళ్లు.. అయినా తన చివర శ్వాస విడిచే వరకు ఎర్ర జెండా నీడలోనే జీవించిన విప్లవ యోధురాలు తను.. భీంరెడ్డి నర్సింహారెడ్డి, మల్లు వెంకట నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం వెంట ఎంతో మంది ఉద్యకారులతో నడిచిన యోధురాలు మల్లమ్మ.. నాటి నిజాం నిరంకుశ పాలనలో దొరలకు, రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తికోసం తెలంగాణ విముక్తి కోసం జరిగిన



సాయుధ రైతాంగ పోరాటంలో తనకంటూ ఓ పేజీ ఉంది.. ఆనాటి సామాజిక కట్టుబాట్లకు వ్యతిరేకంగా పీడిత ప్రజలకు మద్దతుగా నిలిచే విషయంలో భర్తకు అండగా నిలిచింది మల్లమ్మ.. శుక్రవారం తుది శ్వాస విడిచింది.. నీ మరణం పార్టీకి తీరని లోటు... ఆకాశంలో నల్ల మేఘాల కాంతి ఉన్నంత కాలం, వెన్నెల రాత్రిలో ఆకాశం కాంతిగా కనబడినంత కాలం ఎర్ర జెండా రెప రెపలో నీ రూపాన్ని చూసుకుంటాం అంటున్నారు నీ విప్లవ వారసులు.. జోహార్ తొట్ల మల్లమ్మ.. జోహార్ జోహార్...

# ఒక రోజు సీఎం అవుతా

## జస్ట్ ఇది టాస్క్ మాత్రమే

## టెస్ట్ మ్యాచ్ ముందు ఉంది

## ఇకపై తాను సైలెంట్‌గా ఉండేది లేదు

## తన జోలికి వస్తే బీఆర్ఎస్ నేతల అవినీతి చిట్టా విప్పుతా

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్,**

బీఆర్ఎస్ నేతలకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. జస్ట్ ఇది టాస్క్ మాత్రమేనని.. టెస్ట్ మ్యాచ్ ముందు ఉందన్నారు. ఇకపై తాను సైలెంట్‌గా ఉండేది లేదని కుండబద్దలు కొట్టారు. తన జోలికి వస్తే బీఆర్ఎస్ నేతల అవినీతి చిట్టా విప్పుతానని హెచ్చరించారు. శుక్రవారం తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవిత విలేకర్లతో మాట్లా డుతూ.. భవిష్యత్‌లో తాను సీఎం అయితే బీఆర్ఎస్ పార్టీపై విచారణ చేపడతా నన్నారు. 2014 నుంచి జరిగిన అన్ని విషయాలపై విచారణ చేయిస్తానని చెప్పారు. ప్రతి ఒక్కరికీ టైమ్ వస్తుందని.. తనకూ ఎప్పుడో ఒకసారి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాను కూడా ఏదో ఒక రోజు సీఎం అవుతానని ధీమా వ్యక్తం చేశారు కవిత. తనపై ఆరోపణలు చేసిన వారికి లీగల్ నోటీసులు పంపనున్నట్లు తెలిపారు. అలాగే కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనపై చేసిన ఆరోపణలపై కవిత పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అలాగే బీఆర్ఎస్ పార్టీకి చెందిన టీ న్యూస్ ఏమైనా సోషల్ మీడియా అనుకున్నారా? లేక శాటిలైట్ ఛానెల్ అనుకున్నారా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. అసలు ఆ విషయం గుర్తుందా? అంటూ ఆ ఛానెల్ యాజమాన్యాన్ని సూటిగా ప్రశ్నించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపణలు చేస్తే.. చెక్ చేసుకోవాలా, లేదా? అంటూ ఆ మీడియాను సూటిగా నిలదీశారు. వారం రోజుల్లోగా క్షమాపణలు చెప్పాలని లేదంటే కోర్టుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. తనతోపాటు తన భర్తపై భూకబ్జా ఆరోపణలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. రాజకీయాలను అడ్డం పెట్టుకుని తాము దోచుకోలేదన్నారు. గత పదేళ్లలో ఎప్పుడైనా సాయం కోసం తన భర్త మీ వద్దకు వచ్చారా? అని బీఆర్ఎస్ నేతలను కవిత సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమ యంలో ఒక్క రూపాయి కూడా సంపాదించలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అక్రమా లకు పాల్పడి.. వాటిని తనపై వేయాలను కోవడం సరైన పద్ధతి కాదని అభిప్రాయపడ్డారు. ఇష్టానుసారంగా మాట్లాడితే తాటా తీస్తానంటూ కవిత ఘాటుగా స్పందించారు.

# సిట్ ముందు లొంగిపోయిన ప్రభాకర్ రావు

**హైదరాబాద్,**

ఫోన్ ట్యాపింగ్ కేసులోఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుసిట్ ముందు లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈరోజు (శుక్రవారం) జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దర్యాప్తు అధికారి ఏసీపీ వెంకటగిరి ముందు ప్రభాకర్‌రావు సరెండర్ అయ్యారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఆరు సార్లు విచారణ జరిపిన విషయం తెలిసిందే. అయితే సిట్ విచారణకు ప్రభాకర్ సహకరించకపోవడంతో కస్టోడియల్ విచారణకు ఇవ్వాలని సుప్రీంకోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది. దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు సుప్రీం ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సిట్ ముందు సరెండర్ అయ్యారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ప్రభాకర్ రావు విచారణ కొనసాగుతోంది. ఈ ఏడాది మే 29 నుంచి ఇప్పటి వరకు సుప్రీం కోర్టు కల్పించిన మధ్యంతర రక్షణలోనే ప్రభాకర్ రావు ఉన్నారు. మధ్యంతర రక్షణ లోనే అరెస్ట్ కాకుండా ఆరు సార్లు విచారణకు వచ్చారు ప్రభాకర్. అయితే ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వం కీలక అఫిడవిట్‌ను దాఖలు చేసింది. మధ్యంతర రక్షణ కల్పించడంతో కేసు విచారణకు ప్రభాకర్ రావు సహకరించడం లేదని కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వాలని, ఈ విచారణ జరిగితే తప్ప ప్రభాకర్ నుంచి ఆధారాలు రాబట్టలేమని సుప్రీం కోర్టులో ప్రభుత్వం వాదనలు వినిపించింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు విన్న ఉన్నతన్యాయస్థానం.. ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వడంతో ఆయన లొంగిపోయారు. ఈరోజు ప్రభాకర్ రావు అరెస్ట్ చూపిన తర్వాత ఏడు రోజుల కస్టోడియల్ విచారణ కొనసాగనుంది. కస్టోడియల్ విచారణ రిపోర్టును సుప్రీం కోర్టుకు సిట్ సమర్పించనుంది.

# రష్యా-ఉక్రెయిన్ తీరు మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీయొచ్చు

**హైదరాబాద్,**

రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న వివాదం 'మూడవ ప్రపంచ యుద్ధం'గా పరిణామం చెందే ప్రమాదం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. వైట్ హౌస్ వద్ద విలేకరులతో ఆయన మాట్లాడుతూ, గత నెలలోనే 25,000 మంది ప్రజలు, సైనికులు ఈ యుద్ధంలో మరణించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న రక్తపాతం పట్ల ఆయన తీవ్ర నిరాశను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యుద్ధం, హత్యలు ఆగిపోవాలని తాను కోరుకుంటున్నానని ఆయన అన్నారు. లేదంటే మూడవ ప్రపంచ యుద్ధానికి దారి తీస్తుందని అన్నారు. ఇదే విషయాన్ని ఇదివరకు కూడా తాను చెప్పానని గుర్తు చేశారు.